క్లుప్తంగా

ఆక్రమణదారులకు నోటీసులు



కొండమెట్టపై వెలసిన ఆక్రమణ

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని సింగుపురం జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 360లో ప్రభుత్వ కొండమెట్టను కొంతమంది ఆక్రమణలకు పాల్పడుతున్నారు. దీనిపై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ గణపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సబ్సిడీపై కందిపప్పు, వంట నూనెల అమ్మకాలు



కొనుగోలుదారునికి నూనె, కందిపప్పు అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మార్కెట్‌లో వంట నూనె, కందిపప్పు ధరలు అధికంగా ఉన్నాయి. దీంతో ప్రభుత్వం సబ్సిడీపై రేషన్‌కార్డు ప్రాతిపదికన రైతుబజారుతో పాటు మరో 18 చోట్ల వీటిని అమ్మకాలు చేస్తున్నట్లు డీఎస్‌వో సూర్యప్రకాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రైతు బజారులో కౌంటర్‌ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. పామాయిల్ ఒక్కో ప్యాకెట్ రూ. 110, ఆధార్ రూ 124, కంది పప్పు కిలో రూ.150 చొప్పున విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు సబ్సిడీపై వీటినిఅందిస్తామన్నారు. శ్రీకాకుళం తహసల్దార్ గణపతిరావు ఉన్నారు.

సంగమేశ్వరరావుకు సత్కారం



సంగమేశ్వరరావును సత్కరిస్తున్న పెంట గ్రామస్తులు

జి.సిగడాం: విజయవాడ వరదల్లో చిక్కుకున్న వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. పెంట గ్రామానికి చెందిన మక్క సంగమేశ్వరరావు. ఈయనను శుక్రవారం దేవీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. విజయనగరం జిల్లా ఏపీఎస్‌పీ 5వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు గార విశ్వేశ్వరరావు, సర్పంచ్ పున్నాన అక్కలనాయుడు, ఎంపీటీసీ మక్క శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ మీసాల లక్ష్మణరావు, మక్క ఈశ్వరరావు, యువకులు పాల్గొన్నారు.

మణిపాత్రునికి సేవా పురస్కారం



మణిపాత్రునికి అవార్డు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

ఎచ్చెర్ల: మండలంలోని ఎంపీపీ స్కూల్ ముద్దాడలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత మణిపాత్రుని నాగేశ్వరరావుకు సామాజిక, సేవా, విద్యారంగాల్లో చేసిన విశేష కృషికి రోటరీ క్లబ్ ఆఫ్ ఆమదాలవలస వారు గుర్తించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు చేతులమీదుగా శుక్రవారం పురస్కారం ప్రధానం చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఆమదాలవలస ప్రెసిడెంట్ పల్లె తేజలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసలనాయుడు, సినీ గాయకులు కుప్పిలి గోపీకృష్ణ, ఎంసీపీ కార్యదర్శి ఎం.టి.వి.ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ సమీపంలోని వంతెన వద్ద వాహన తనిఖీలను ఎస్ఐ వి.సందీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.

ధ్యాన ప్రదర్శన



సత్సంగం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో వేంచేసిన శివబాలాజీ ఆలయంలో ఆర్ట్ ఆఫ్‌లివింగ్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ధ్యాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా లలితా సహస్రనామ పారాయణ, సత్సంగం భక్తితో చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు దసరా కళ

జనంతో రద్దీగా ఉన్న శ్రీకాకుళం మార్కెట్



మార్కెట్‌కు దసరా కళ వచ్చింది. శనివారం విజయదశమి సందర్భంగా దుర్గామాతకు, వాహనాలకు పూజలు చేసేందుకు కావాల్సిన సామగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో మార్కెట్లన్నీ శుక్రవారం రద్దీగా మారాయి. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారంతా పూజా సామగ్రి, ఇతర అలంకరణ వస్తువులు కొనుగోలు కోసం రావడంతో పట్టణ మార్కెట్లు కిటకిటలాడాయి. అలంకరణ వస్తువులు, పువ్వులు, పండ్ల ధరలు అమాంతం పెరిగినప్పటికీ సంప్రదాయం ప్రకారం జనం కొనుగోలు చేశారు. నాటుకోళ్లకు డిమాండ్ పెరిగింది.



కలువ పువ్వులు కొనుగోలు చేస్తూ..



అలంకరణ వస్తువులు కొనుగోలు చేస్తూ..



కొబ్బరి కాయలు, అరటిపండ్లు కొనుగోలు చేస్తూ..



పువ్వులు కొనుగోలు చేస్తున్న మహిళలు

మనసాస్మరామి..



ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎస్ఆర్‌పురంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజైన శుక్రవారం దుర్గాదేవి అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహానవమి సందర్భంగా భక్తులు భారీగా మండపాలు, ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. సామూహిక కుంకుమ పూజల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారికి వివిధ పిండివంటలతో నైవేద్యం సమర్పించారు.



శ్రీకాకుళం కల్చరల్:మొండేటివీధిలో మహిషాసుర మర్దినిగా లలితాదేవి



శ్రీకాకుళం కల్చరల్:నళినాక్షిదేవిగా ఉమారుద్రకోటేశ్వరస్వామి దేవాలయంలోని రాజరాజేశ్వరీ అమ్మవారు



శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని సంతోషిమాతకు 58 రకాల పిండివంటల నైవేద్యం



శ్రీకాకుళం కల్చరల్:బలగలోని బాలత్రిపుర కాలభైరవ దేవాలయంలో మహిషాసుర మర్దిని అవతారం



గార:శ్రీకూర్మం మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో మహిషాసురమర్దినికి పూజలు



గార: ప్రత్యేక అలంకరణలో కొర్ని పోలమాంబ



శ్రీకాకుళం కల్చరల్:ప్రత్యేక అలంకరణలో కాకివీధిలోని ముత్యాలమ్మతల్లి



ఎచ్చెర్ల క్యాంపస్: కుంచాలకూర్మయ్యపేట దేవీ పీఠంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



జి.సిగడాం: శ్రీరామా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం



శ్రీకాకుళం కల్చరల్:మంగువారితోటలోని సంపత్ వినాయక ఆలయంలో నవదుర్గలుగా చిన్నారులు



గార: శ్రీకూర్మనాథాలయంలో వైష్ణవీదుర్గకు పూజలు



శ్రీకాకుళం కల్చరల్: దేశల్లవీధిలోని నూకాలమ్మతల్లికి భక్తుల పూజలు



శ్రీకాకుళం కల్చరల్:బలగ కాళభైరవ పీఠాన్నిలో కేంద్రమంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం కల్చరల్: బలగ చండీహోమంలో భక్తులు

తోటల పెంపకానికి ప్రాధాన్యం



తోటలను పరిశీలిస్తున్న డ్వామా పీడీ సుధాకర్‌రావు

ఎచ్చెర్ల క్యాంపస్: తోటల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజక్టు డైరెక్టర్ బి.సుధాకర్‌రావు అన్నారు. సంతసీతారంపురం, జరజాం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ప్లాంటేషన్‌ను శుక్రవారం పరిశీలించారు. ప్లాంటేషన్, ఇంకుడు గుంతల తవ్వకానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. నాటిన మొక్కల సంరక్షించాలన్నారు. రైతులు వ్యక్తిగత పండ్ల తోటలు పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పనుల నిర్వహణ రికార్డులు మెరుగ్గా ఉండాలని, మస్టర్లు పక్కాగా ఉండాలని సూచించారు. ఏపీఓ శోభాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

రతన్ టాటాకు ఘనంగా నివాళి



మౌనం పాటిస్తున్న వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: విలువలతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో రతన్ టాటా మృతికి నివాళులర్పిస్తూ సంతాపసభ నిర్వహించి కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంపదను సృష్టించడం ద్వారా సమాజంలో సమూల మార్పులకు నాంది పలికారు అని అన్నారు. దేశ ఆర్థిక ప్రగతికి మానవత్వాన్ని జోడించి అద్దిన అరుదైన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని కొనియాడారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పీజీ గుప్తా, జి.ఇందిరాప్రసాద్, బి.వి.రవిశంకర్, శాసపు జోగినాయుడు, మంతెన వాసుదేవాచారి, గేదెల లక్ష్మి, యండ మోహన్ పాల్గొన్నారు.